ప్రజాశక్తి
మంగళవారం 23 జులై 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఈసారైనా విశాఖ ప్రాజెక్టులకు

మోక్షం కలిగేనా ?

- రైల్వేజోన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యేనా ?
- స్టీల్‌ప్లాంట్‌కు నిధుల కేటాయింపు జరిగేనా ?
- నేడే కేంద్ర బడ్జెట్
- జిల్లా వాసుల్లో ఆశలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మంగళవారం ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌పై జిల్లా వాసులు ఆశలు పెట్టుకున్నారు. ఈసారైనా కేంద్రం కరుణించకపోదా ? అన్న చర్చ పలుచోట్ల నడుస్తోంది. వాస్తవానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏటా విడుదల చేసే బడ్జెట్‌లో నిధుల మంజూరుకు, సవరించిన అంచనాలకు చాంతాడంత తేడా కనిపిస్తోంది. విశాఖకు అత్యంత కీలకమైన ప్రాజెక్టుల విషయంలో నిధుల అరకొర మంజూరు, లేదా పూర్తిగా మొండిచెయ్యి చూపడం ఆనవాయితీగా వస్తోంది. ఈ దఫా ఇలా ఉండబోదు.. అన్న చర్చ జిల్లాలో వినిపిస్తోంది. మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో మంచి మెజారిటీతో బిజెపి భాగస్వామ్య పక్షాలు విజయం సాధించి రాష్ట్రంలో పాలన చేపట్టాయి. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంపై గట్టిగా ఒత్తిడి తెచ్చి ఆర్థిక ఫలాలు తీసుకొచ్చే అవకాశం ఉందన్న చర్చ సర్వత్రా సాగుతోంది. రాష్ట్ర ప్రయోజనాలను నిలబెట్టే ఎపికి ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో ఉంచేందుకుగానూ కేంద్ర నిధుల కేటాయింపు వంటివి ఈ ప్రాంత ప్రజానీకం ఆశిస్తున్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులకు ఈ సారి బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

గత బడ్జెట్‌ల సందర్భంగా ఏం జరిగింది ?

రాజ్యసభలో ఈ ఏడాది ఫిబ్రవరిలో విశాఖ రైల్వేజోన్ పనులపై ఎంపీ కనకమేడల అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానమిస్తూ రైల్వే జోన్ నిర్మాణానికి అనువైన భూమి లేదని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన మిగతా 2లో..

తీరానికి ముప్పు

- సముద్రం వెంబడి నిర్మాణాలకు పెంచుతున్న పరిధి
- మడ అడవుల పెంపకంపై లేని శ్రద్ధ
- నేడు సిజెడ్ఎంపి, ఎల్‌యుఎల్‌సి ఖరారు కోసం అనకాపల్లి కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ
- నివాసిత ప్రాంతాలకు దూరంగా నిర్వహించడంపై విమర్శలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో తీరానికి ముప్పు వాటిల్లే ప్రమాదం దాపురించింది. సముద్రం వెంబడి నిర్మాణాలకు పరిధి పెంచుతూ తీసుకునే నిర్ణయాలకు చకచకా ఏర్పాట్లు సాగి పోతున్నాయి. అనకాపల్లి జిల్లాలోని కోస్టల్ మేనేజ్‌మెంట్ ప్లాన్ (సిజెడ్ఎంపి), ల్యాండ్ యూజ్ ల్యాండ్ కవర్ (ఎల్‌యుఎల్‌సి) ఖరారు కోసం మంగళవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనుంది. తీరప్రాంత మండలాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండే అనువైన ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణను ఏర్పాటు చేయకుండా.. రాకపోకలకు అనువుగాలేని కలెక్టరేట్‌లో నిర్వహిస్తుంచడం చర్చనీయాంశంగా మారింది. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నోటిఫికేషన్‌ను, కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ (సిజెడ్ఎంపి) తయారీ డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను గ్రామాల్లో సాంకేతికంగా ప్రదర్శించారు తప్పితే వాటి లాభ, నష్టాలను ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేయలేదు. తీర నియంత్రణ జోన్ (సిఆర్‌జెడ్) పట్ల కనీస అవగాహన, సాంకేతిక అంశాలపై విషయ పరిజ్ఞానంలేని మత్స్యకారులకు కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో వారి జీవనోపాధి, జీవన ప్రమాణాలపై ఎటువంటి ప్రభావం చూపబోతుందో మిగతా 2లో..

రాజయ్యపేట తీరం (ఫైల్‌ఫొటో)

సమాజ కవి.. నూనెల శ్రీనివాసరావు
వార్త 8లో..

విద్యా ఇన్‌స్పైర్ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ
వార్త 2లో..

రోబోతో మోకాలు మార్పిడి ఆపరేషన్
వార్త 4లో..

7న జివిఎంసి స్థాయీ సంఘం ఎన్నికలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహా విశాఖ నగరపాలక సంస్థ (జివిఎంసి) స్థాయీ సంఘం ఎన్నికలు ఆగస్టు 7న జరుగనున్నాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్‌ఛార్జి కమిషనర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆగస్టు 7 ఎన్నికల అనంతరం, అదే రోజున ఫలితాలు విడుదల చేస్తామని తెలిపారు. జివిఎంసి స్థాయీ సంఘం కాలపరిమితి ముగిసినందున తదుపరి స్థాయీ సంఘ సభ్యులను ఎన్నుకునేందుకు జులై 22న ఎన్నికల నోటీసు జారీ చేశామన్నారు. అదే రోజు నుంచి జివిఎంసి ప్రధాన మిగతా 2లో..

సిమ్ కార్డుల జారీలో నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న రాజారెడ్డి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సిమ్ కార్డుల జారీలో నిబంధనలను పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెలికం శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ జెవి.రాజారెడ్డి అన్నారు. విశాఖపట్నం టెలికం శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ఏజెంట్లకు టెలికం పాయింట్ ఆఫ్ సేల్‌పై అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం మధ్యాహ్నం డాబాగార్డెన్స్ లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అత్యధికంగా జరుగుతున్న మిగతా 2లో..

వర్ష బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - అనకాపల్లి : నాలుగు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు, ఇళ్ళు కోల్పోయిన ప్రజలకు, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ జిల్లా కమిటీ సమావేశం సోమవారం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న అధ్యక్షతన అనకాపల్లిలోని దొడ్డి రామునాయుడు భవన్‌లో జరిగింది. వర్ష బాధితులను ఆదుకోవాలన్న తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ ఏప్రిల్ 14న సముద్రంలో చేపల వేట నిషేధం అమల్లోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకూ వేటలేని మత్స్యకారులకు పరిహారం చెల్లించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పుడు వర్షాల కారణంగా మత్స్యకారులకు వేటలేక జీవనోపాధి కరువైందని తెలిపారు. రోజువారీ అవసరాలు తీర్చుకొనే ఆదాయం లేక అవస్థలు పడుతున్నారన్నారు. గతేడాది రూ.10 వేల భృతి ఇచ్చారని, అది ఏ మూలకూ సరిపోలేదని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే మత్స్యకారులకు జీవనభృతిని విడుదల చేసి ఆదుకోవాలన్నారు. సాంకేతిక అంశాలను పక్కన పెట్టి వేటపై ఆధారపడి బతుకుతున్న మత్స్యకార కుటుంబాలన్నింటికీ పరిహారం అందించాలని కోరారు. జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా నాన్‌షెడ్యూల్డ్ మండలాలైన గొలుగొండ, నాతవరం, రోలుగుంట, రావికమతం, వి.మాడుగుల మండలాల్లో ఏజెన్సీని ఆనుకొని వున్న గ్రామాల్లో విషజ్వరాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో కూడా జ్వర పీడితులు పెరుగుతున్నారని మిగతా 2లో..

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

మొదటి పేజీ తరువాయి..

మోక్షం కలిగేనా ?

భూమి ముడసర్లోవలో 52 ఎకరాలూ ముంపునకు గురయ్యేదంటూ సమాధానమిచ్చారు. అనువైన భూమిని ప్రభుత్వం ఇస్తే పనులు చేపడతామన్నారు. రైల్వే డిఆర్ఎం కార్యాలయం సమీపంలోని 10 ఎకరాల వరకూ రైల్వే వైర్‌లెస్ కాలనీలో స్థలాన్ని రెండో ప్రత్యామ్నాయంగా డిపిఆర్‌లో కేంద్రానికి పంపినా ఆ భూమిని కేంద్రం పరిగణలోకి తీసుకోకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. రైల్వే జోన్ నిర్మాణానికి గత బడ్జెట్‌లోనూ కేంద్రం ఒక్కపైసా కేటాయించలేదు. భూ వివాదం మాత్రం తెరపైకి తెచ్చింది. మెట్రో రైల్ పనుల ప్రస్తావన ఉంటుందా? అన్నది అనుమానమే.

ప్రభుత్వ రంగ సంస్థలకు నిధుల సంగతేంటి ?

స్టీల్‌ప్లాంట్‌కు 2023-24 బడ్జెట్‌లో రూ.683 కోట్లు కేటాయించారు. 2024-25లో అంటే ఎన్నికలకు ముందు బడ్జెట్‌లో రూ.620 కోట్లకు తగ్గించారు. రివైజ్డ్ అంచనాలు తగ్గిపోతున్నా నిధుల విడుదలకు శ్రీకారం చుట్టలేదు. అలాగే విశాఖ పోర్టుకు 2023-23 బడ్జెట్‌లో రూ.276 కోట్లు కేటాయించి రూ.2024-2025లో రూ.150 కోట్లకు తగ్గించారు. ఇవి ఆయా సంస్థలు ఏటా ఖర్చుపెట్టుకునే రెగ్యులర్ వ్యయాల్లోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. పెట్రోలియం యూనివర్శిటీకి ఎన్నికలకు ముందు 2024-25లో రూ.168 కోట్లు కేటాయించారు. నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విశాఖ పెట్రోలియం యూనివర్శిటీకి గతంలో కేటాయించిన బడ్జెట్‌ను సవరించే అవకాశం ఉంది. దీంతో తగ్గుతుందా ? పెరుగుతుందా ? అన్నది చూడాల్సి ఉంది. రైల్వే జోన్ నిర్మాణ పనులకు ఏ మేరకు నిధులు వస్తాయో ? స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సిందే.

తీరానికి ముప్పు

వివరించలేదు. కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ పరిధిలోకి జిల్లాలోని నక్కపల్లి, పాయకరావుపేట, రాంబిల్లి, ఎస్.రాయవరం, అచ్యుతాపురం, పరవాడ తీర ప్రాంత మండలాల్లోని గుణుపూడి, ఈదటం, కేశవరం, కుమారపురం, మాసాపేట, పెంటకోట, రాజవరం, శ్రీరాంపురం, చందనచూకలవారి లక్ష్మీపురం, దొనివారి లక్ష్మీపురం, నెల్లిపూడి, పెదతీనార్ల, రాజయ్యపేట, కట్టుబోలు, మర్రిపాలెం, మురకాడ, రాజుల అగ్రహారం, చినఉప్పలం, పేట సూదిపురం, సర్వసిద్ధి, ఉప్పరపల్లి, వాకపాడు, పూడిమడక, చాటమెట్ట, కలవలపల్లి, రాంబిల్లి, సీతపాలెం, జిరాయితీ చింతువ, చిప్పాడ, తంతడి, చీపురుపల్లి (ఈస్ట్), చీపురుపల్లి (వెస్ట్) రానున్నట్లు డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

ఏనాడూ కానరాని వాస్తవాలు

తీర ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు కాలంలో నిర్వహించిన ఏ ప్రజాభిప్రాయ సేకరణలోనూ ప్రభుత్వం స్థానిక మత్స్యకార ప్రజలకు వాస్తవం చెప్పలేదు. డెక్కన్ కెమికల్, హెటిరో డ్రగ్స్, అచ్యుతాపురం సెజ్, పరవాడ ఫార్మా, ఎన్ఎటిపి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో ఉపాధిపై ఇచ్చిన హామీని అమలుచేయలేదు. కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టలేదు. మత్స్యకార బతుకులు మెరుగుపడలేదు. తీర ప్రాంతాన్ని భవిష్యత్తులో డబ్బున్న వారికి కట్టబెట్టడానికి ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగంగానే ఈ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు మత్స్యకారులు భావిస్తున్నారు. అందుకు ప్రస్తుతం ఆటంకంగావున్న చట్టాలు, పర్యావరణ ప్రమాణాలను బలహీనంచేసి తీరంలో పరిశ్రమల ఏర్పాటుకు, టూరిజం, రిసార్ట్‌ల పేరుతో అప్పగించేందుకు సిఆర్‌జెడ్ నోటిఫికేషన్ 2019 ప్రకారం సిజెడ్ఎంపి మాస్టర్ ప్లాన్ తయారీకి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నారని పర్యావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

వాస్తవానికి తీర సహజసిద్ధ స్వభావం దెబ్బతినకుండా ప్రభుత్వం కాపాడాల్సివుంది. అభివృద్ధి పేరుతో ఇస్తున్న మినహాయింపులతో తీరం దెబ్బతినడంతో మత్స్యకారుల జీవనోపాధికి, వారి నివాసాలకు నష్టం కలుగుతోంది. పర్యాటక అభివృద్ధి పేర నిర్మిస్తున్న రిసార్ట్స్, పెద్దపెద్ద భవనాల నిర్మాణం, పరిశ్రమలతో మడ అడవులు దెబ్బతింటున్నాయి. తీరం కోతకు గురికుండా మడ అడవులు పెంచడానికి పాలకులు శ్రద్ధ తీసుకోవడంలేదు. మరోవైపు ఇసుక దిబ్బలు దెబ్బతింటున్నాయి. దీంతో తీర ప్రాంతానికి సమీపంలోని ప్రాంతాలు, జన సమర్ధం ఎక్కువగా వున్న మత్స్యకార గ్రామాలు భవిష్యత్తులో ముందుకొచ్చే సముద్రపు అలలకు నష్టపోతాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలకు, వ్యాపారాలకు పరిమితి పెంచే చర్యలు ప్రభుత్వం తీసుకోవడం మంచి పరిణామంకాదని హెచ్చరిస్తున్నారు. సిజెడ్ఎంపి మాస్టర్‌ప్లాన్ అమల్లోకి వస్తే ల్యాండ్ యూజ్ ల్యాండ్ కవర్ (ఎల్‌యుఎల్‌సి) ప్రకారం వివిఎంఆర్‌డిఎ, జివిఎంసి లే అవుట్లకు, ఇళ్ళు, ఇతర నిర్మాణాలకు అనుమతులు ఇవ్వనున్నాయి.

వర్ష బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

తెలిపారు. ఇప్పుడు వర్షాలు పడుతుండడంతో ఈ సమస్య మరింత తీవ్రం కానుందని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. దీనివల్ల దోమలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. పంచాయతీల్లో నిధులు కొరత మూలంగా బ్లీచింగ్ పౌడర్, దోమల స్ప్రే, ఫాగింగ్ కూడా చేయడం లేదని తెలిపారు. పంచాయతీలకు అవసరమైన పారిశుధ్య కార్మికులు కూడా వుండడం లేదన్నారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికలు తీయకపోవడంతో కాలువలన్నీ దుర్గంధభరితంగా వుంటున్నాయని తెలిపారు. జ్వరాలు ప్రబలుతున్న గ్రామాలను గుర్తించి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మలేరియా పరీక్ష కిట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, వి.వి.శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్, ఆర్.రాము, గనిశెట్టి సత్యన్నారాయణ, జి.దేముడునాయుడు, అడిగర్ల రాజు, అల్లు రాజు పాల్గొన్నారు.

విద్యా ఇన్‌స్పైర్ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఇన్‌స్పైర్ అవార్డ్స్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆవిష్కరించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన సమావేశ మందిరంలో ఆయనను జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ కలిసి ఈ కార్యక్రమాన్ని గురించి వివరించారు. పాఠశాలలో చదువుతున్న పిల్లలకు విజ్ఞానాన్ని పెంపొందించి, సామాజిక బాధ్యత, సైన్స్ టెక్నాలజీ ఆవశ్యకతపై అవగాహన కలిగించడానికి ఈ ఇన్‌స్పైర్ అవార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ అవార్డుల దరఖాస్తులకు ఈ ఏడాది సెప్టెంబర్ 15వ తేదీ ఆఖరు రోజు అని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్‌డిఒ డి.హుస్సేన్ సాహెబ్ పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ స్థల రక్షణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సాంఘిక సంక్షేమ శాఖ భూమి కబ్జాకు కుట్ర చేస్తున్న ముత్తా బత్తుల రత్నకుమార్‌పై తక్షణమే కేసు నమోదు చేసి, ప్రభుత్వ ఆస్తికి రక్షణ కల్పించాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ బూసి వెంకటరావు కలెక్టర్‌ను కోరారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

తాగునీటి కుళాయి ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యలను పరిష్కరించే ధ్యేయంతో నిరంతరం పనిచేస్తున్నానని 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు. వార్డులోని భీమనగర్ శ్రీ దుర్గా దేవి ఆలయంలో మంచి నీటి కుళాయిని సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఈశ్వరరావు, ఆదినారాయణ, మద్ది రాజశేఖర్ రెడ్డి, కుమారి, పద్మ, కనకమహాలక్ష్మి, సూర్య కుమారి, కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్ పాల్గొన్నారు.

7న జివిఎంసి స్థాయీ సంఘం ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..) కార్యాలయంలోని అదనపు కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. 31న ఉదయం 11 గంటల నుండి నామినేషన్ల స్క్రూటినీ, ఆగస్టు 3 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటాయని తెలిపారు. ఆగస్టు 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు, అనంతరం ఫలితాల విడుదల ఉంటాయన్నారు.

సిమ్ కార్డుల జారీలో నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి..) సైబర్ నేరాల్లో సిమ్‌కార్డులు ముఖ్యపాత్ర వహిస్తున్నాయన్నారు. సిమ్ కార్డులు అమ్మే టెలికామ్ పాయింట్ ఆఫ్ సేల్ ప్రతినిధులు వినియోగదారుల కచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. దేశీయంగా నానాటికీ పెరుగుతున్న సాంకేతికత ఆధారంగా సంఘ విద్రోహ శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు టెలికాంను ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తున్నాయన్నారు. భారత పౌరుల డేటా భద్రత కోసం టెలికాం శాఖ ద్వారా చేపడుతున్న వివిధ ప్రక్రియలతో పాటు ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన సంచార్ సాథి పోర్టల్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తన పేరుతో మొబైల్ కనక్షన్స్ ఎన్ని ఉన్నాయో తెలుసుకోవచ్చున్నారు. పోర్టల్ ద్వారా డిస్కనెక్ట్ లేదా బ్లాక్ చేసుకోవచ్చునని తెలిపారు. సైబర్ నేరాల తీరును వివరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెలికం శాఖ డైరెక్టర్ జివి.మనోజ్ కుమార్, టెలికం డిపార్టుమెంట్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పి.పాల్ విలియమ్స్, ఆపరేషన్స్ జనరల్ మేనేజర్ జి.ఆడమ్, జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ టెలికాం ఆపరేటర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

పాస్‌పోర్ట్ నెం. 01613314
పేరు : కె.దేవీదాసన్

పైన తెలిపిన నెంబరు గల ఇండియన్ పాస్‌పోర్ట్ NSTL క్వార్టర్స్ పరిధిలో పడిపోయినది.
దొరికిన వారు దయచేసి ఈక్రింది నెంబరు సంప్రదించగలరు.

సెల్ :9963914805

పాస్‌పోర్ట్ పోయినది

పాస్‌పోర్ట్ నెం. H1813932
పేరు : శివ రామ సురేష్ నందికోళ్ళ

పైన తెలిపిన నెంబరు గల ఇండియన్ పాస్‌పోర్ట్ బాజీజంక్షన్ పరిధిలో పడిపోయినది.
దొరికిన వారు దయచేసి ఈక్రింది నెంబరు సంప్రదించగలరు.

సెల్ : 9985346001

NOTICE UNDER ORDER 21 RULE 54 OF CPC
IN THE HONOURABLE COURT OF THE XIII ADDITIONAL DISTRICT JUDGE AT GAJUWAKA - VISAKHAPATNAM
EP 59/2023 IN AA 603/2011

Between:
Shriram Transport Finance Company Limited., rep, by its G.P.A Holder, Visakhapatnam ...Dhr
And:
1. K Vijaya Anand
2. Donka Vijaya Srinivasa Rao ...Jdr's

NOTICE TO JDR No. 2

Donka Vijaya Srinivasa Rao, S/o. Surya Prakash Rao, residing at Door No: 3-48/1/1, Ward No: 3, Chinagantyada Village, Gajuwaka, Visakhapatnam- 530026.

Take Notice that the above application filed by the above said applicant under **ORDER 21 RULE 54** posted for your notice and appearance on **14-08-2024 at 10.30** A.M before the above said Honourable Court and if you want to contest the matter you may do so either in person or by a duly instructed pleader. If you fails to appear before the Honourable court at the above said date and time, the matter will be decided ex-parte in your absence.

BY ORDER OF THE HONOURABLE COURT
B. BHANU PRASAD BABU, ADVOCATE,
Visakhapatnam, CELL: 9247459920

మహారాజశ్రీ విజయనగరం అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఐ.ఎ.60/2023 ఓ.యస్. 267/2013.

సూరు శ్రీనివాసరావు ....పిటిషనరు
ఎదిరి
అంధవరపు భాగ్యలక్ష్మి (లేటు) వగైరా .... రెస్పాండెంట్స్
10వ రెస్పాండెంట్:
అంధవరపు సత్యన్నారాయణ, తండ్రి లేటు జనార్దనరావు, ప్రస్తుత నివాసము విశాఖపట్నం సిటీ మరియు జిల్లా.

ప్రకటన

పైనెంబరు దావా వాది ప్రతివాదులపై మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దాఖలు చేసినారు. పైనెంబరు దావాలో ఒకటవ ప్రతివాది చనిపోయినందున ఆమె వారసులను దావాలో కోర్టు ఆర్డరు ప్రకారము చేర్చినాడు. పై నెంబరు దావాలో 10వ రెస్పాండెంట్/ప్రతివాదికి నోటీసులు అందనందున కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన ఇచ్చుచున్నారు. సదరు కోర్టు ఆర్డరు ప్రకారము పేపరు ప్రకటన అంశముల ప్రకారము ఐ.ఎ.60/2023 ఓ.యస్.267/2013 గలది తే.5-8-2024 దీన మహారాజశ్రీ విజయనగరం అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాయిదా కలదు. సదరు వాయిదాకు 10వ రెస్పాండెంట్ అయిన అంధవరపు సత్యన్నారాయణ తండ్రి లేటు జనార్దనరావు, నివాసము చీపురుపల్లి, ప్రస్తుతము విశాఖపట్నం వారు పర్సనల్ గానగాని, ప్లీడరు గారి ద్వారా గాని **తే.5-8-2024 దీన ఉదయం గం.10-30 నిముషములకు** విజయనగరం కోర్టులో హాజరు కావలసి యున్నది. లేనియెడల మీ పరోక్షములో దావా ప్రొసీడింగ్సు జరుపబడును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చీపురుపల్లి. **సి.హెచ్.వేణుగోపాలరావు**
తేది:22-7-2024 **అడ్వకేట్, చీపురుపల్లి**

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, విశాఖపట్నం
E.P. 184/2023 in O.S. 413/2014

Between:
శ్రీ అలుగోలు రమణ ...D.Hr./వాది
And
శ్రీమతి సురవజ్జుల రమామణి ...J.Dr./ప్రతివాది

విక్రయ ప్రకటనను నిర్ణయించుటకు కుదిర్చిన దినమును గురించి నోటీసు 21వ ఆర్డరు 64వ విధి

To
J.Dr. : శ్రీమతి సురవజ్జుల రమామణి,
W/o.మల్లికార్జునరావు, వయస్సు: 55 సం॥లు, R/o. డోర్ నెం. 14-58, బాలాజీ గార్డెన్స్, వేపగుంట, పెందుర్తి మండలం, విశాఖపట్నం.

పై నెంబరు డిక్రీ అమలు పిటీషన్ యందు సదరు డిక్రీ పొందిన వారు అయిన వాది, సదరు దావా సందరి తనఖా స్థిరాస్తి యొక్క విక్రయము నకుగాను మనవి చేసుకొనియున్నారు. సదరు పిటీషన్ యందు మీకు మహారాజశ్రీ కోర్టువారు కోర్టు ద్వారా పంపిన నోటీసును మీరు అందు కొని కారణంగా మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీచేసియున్నారు. కనుక విక్రయ ప్రకటన యొక్క షరతులను నిర్ణయించుటకు గాను **తేది. 08-08-2024** కి కుదర్చబడినదని మీకు తెలుపడమైనది. సదరు విషయమై మీకు ఏవిధమైన ఆక్షేపణలుగాని, అభ్యంతరములు గాని ఉన్నయెడల పైతేదిన పైకోర్టు వారి యెదుట స్వయంగాగాని న్యాయవాది ద్వారా గాని హాజరై తెలుపుకొనవలసినది.

V.V.V.S.S.M. Raja Rao & K. SIVA
Advocates for D.Hr.
Visakhapatnam. **Cell: 94408 89502**

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P.93/2023 in O.S.144/2018

Between:
Bora Laxmi ...D.Hr/Plaintiff
And:
Kanchapati Ram Prasad ...J.Dr/Defendant

NOTICE BY WAY OF PUBLICATION

To
Judgment Debtor :
Kanchapati Ram Prasad, S/o Kalyanam, residing at D.No.2-15-10, Near Durgalamma Temple Purana Market, Visakhapatnam.

Please take notice that the above EP filed by the Decree Holder against the Judgment Debtor and the same stands posted to **08-08-2024** for your appearance, and you should attend before the Honourable Principal Junior Civil Judge Court either personally or through an Advocate on the above mentioned date **at about 10-30 A.M.** failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

Visakhapatnam **V.MURALI KRISHNA**
Dt:22-07-2024 **Advocate, Visakhapatnam.**

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
EP No: 75/2018 in A C No: 15/2013

Between:-
M/s Shriram City Union Finance Ltd, MVP Branch, Visakhapatnam ...**D.Hr**
And:-
Mr. Rapati Jagadeswara Rao & others ...**K.Drs**
TO,
JDR 2: Mr. Indukuri Seetharama Raju, S/O Late Suryanarayana, D.No 39-4-12/8, Madhavadhara, Visakhapatnam.

NOTICE UNDER ORDER 21 RULE 54 OF CPC

Take notice that the above named D.Hr company has Instituted the above EP against for you sum of Rs.49,22,453/- with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above E.P. on **12.09.2024 at 10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

KODURI SREENIVASA RAO
ADVOCATE,
S-2, BHARAT APPARTMENTS
SEETHAMMADHARA,Visakhapatnam
CELL No: 9908495858.

IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
EP No: 472/2019 in ACP No: 335/2016

Between:-
M/s Shriram City Union Finance Ltd, NAD Branch, Visakhapatnam ...**D.Hr**
And:-
Taviti Raju Indupuri & others ...**J. Drs**
TO,
JDR 3: Veerababu Indupuri, S/O Threenadh, D.No. 155, S Rayavaram Mandalam, Anakapalli District.

NOTICE UNDER ORDER 21 RULE 64 OF CPC

Take notice that the above named D.Hr Company has instituted the above EP against for you sum of Rs.19, 37,122/- with interest and costs. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above E.P. on **31.07.2024 at 10:30 A.M.** In default of your appearance on that day the E.P will be heard and determined in your absence.

PEDAPATI KRUPAVARAM
ADVOCATE,
D.No. 9-32-15, FLAT NO.101, BHARADWAJ RESIDENCY, OPP SBI PITHAPURAM COLONY, Visakhapatnam-530003
CELL No: **9908495858.**

విపత్తుల నిర్వహణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న కమాండర్ ఈశ్వరరావు

ప్రజాశక్తి- తగరపువలస : విపత్తులు సభవించేటప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది సోమవారం గ్రామ సచివాలయం ప్రాంగణంలో స్థానికులకు అవగాహన కల్పించారు. తుఫాను, వరదలు, భూకంపాలు ఏర్పడినప్పుడు ఏమేమి జాగ్రత్తలు తీసుకోవచ్చనేది ప్రయోగాత్మకంగా వివరించారు తహశీల్దార్ టి గోవింద, ఎన్‌డిఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ టీమ్ కమాండర్ ఈశ్వరరావు, సర్పంచ్ సిరిగిడి సంతోషి, ఈశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ పతివాడ రాంబాబు, కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

పిజిఆర్‌ఎస్‌లో ఆరు అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటోజోన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పిజిఆర్‌ఎస్)లో పలు సమస్యలపై ఆరు అర్జీలు వచ్చినట్లు జెడ్‌సి కె.కనకమహాలక్ష్మి తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి 2, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 4 అర్జీలు వచ్చాయని, వాటిని తదుపరి చర్యలకు ఆయా విభాగాల అధికారులకు పంపించినట్లు జెడ్‌సి తెలిపారు

స్వచ్ఛ విశాఖ సాకారమే లక్ష్యం

ప్రజాశక్తి- వేపగుంట : స్వచ్ఛవిశాఖ సాకారమే లక్ష్యమని, దీనికి అందరూ సహకరించాలని జివిఎంసి చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ నరేష్‌కుమార్ అన్నారు. జివిఎంసి సిఎంఒగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన ఆధ్వర్యంలో రెండు గిరిప్రదక్షిణలు, చందనోత్సవం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛభారత్‌లో జాతీయస్థాయిలో విశాఖపట్నం దేశంలోనే 4వ ఉత్తమ నగరంగా ఎంపికైన నేపథ్యంలో, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. స్వచ్ఛభారత్‌లో దేశంలోనే విశాఖఅగ్రస్థానంలో నిలిచేందుకు అందరూ సహకరించాలని కోరారు.

అవంతి కళాశాలలో ఇండక్షన్ మీట్

ప్రజాశక్తి- తగరపువలస: స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఇండక్షన్ మీట్ నిర్వహించారు. ఇంజనీరింగ్ ఫస్టియర్ ప్రవేశం పొందిన విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎంచుకున్న రంగంలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాన్ని చేరాలంటే కృషి, పట్టుదల అవసరమని సూచించారు. టెక్నికల్, సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్‌పై దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ, పట్నాయక్ పాల్గొన్నారు

ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు అభినందన



ఎమ్మెల్సీని కలిసిన జనసేన ప్రతినిధులు

ప్రజాశక్తి -ఆనందపురం: డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ రాజకీయ ముఖ్య కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ఆయనను మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో భీమిలి నియోజకవర్గ జనసేన నాయకులు మర్యాదపూకంగా కలిసి, అభినందించారు. నియోజకవర్గంలో పలు సమస్యలను నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, ఆనందపురం మండల సోషల్ మీడియా కన్వీనర్ బోయిన ఆనంద్‌తో కలిసి చర్చించారు.

ఎయు ప్రతిష్టను ఇనుమడింపజేయండి

నిబద్ధతతో పనిచేయండి : ఆర్ట్స్ కాలేజీ సిబ్బందితో ఎయు ఇన్‌ఛార్జి విసి శశిభూషణరావు

మాట్లాడుతున్న ఎయు ఇన్‌ఛార్జి విసి శశిభూషణరావు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలో అన్ని విభాగాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని ఎయు ఇన్‌ఛార్జి విసి ఆచార్య జి.శశిభూషణరావు అన్నారు. విసిగా బాధ్యతల చేపట్టిన అనంతరం సోమవారం ఆకడమిక్ సెనేట్ మందిరంలో ఆర్ట్స్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశమయ్యారు. ఎయు ప్రతిష్ట బోధన సిబ్బంది పనితీరుపై ఆధారపడి ఉందని,తరగతుల నిర్వహణ, పరిశోధనలు సమయపాలన, నిబద్ధతతో పటిష్టంగా చేపట్టాలని సూచించారు. ప్రతీ విభాగం నుంచి రీసెర్చ్ ప్రాజెక్టులకు ఆచార్యులు దరఖాస్తు చేయాలని సూచించారు. కొందరు సిబ్బంది ఆలస్యంగా విధులకు వస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అటువంటి వారు పనితీరు మార్చుకోవాలని సూచించారు.

హాస్టల్స్‌ను వార్డెన్లు, చీఫ్ వార్డెన్లు నిత్యం తనిఖీ చేయాలని, నాన్ బోర్డర్లు హాస్టల్‌లో ఉండకుండా చూడాలని స్పష్టం చేశారు. ర్యాగింగ్ రహితంగా హాస్టల్స్, క్యాంపస్‌ను తీర్చిదిద్దాలన్నారు. త్వరలో ఐఎస్ఓ సర్టిఫికేషన్ పునరుద్ధరణ చేస్తున్నామని, దీనికి విభాగాల నుంచి తగిన సహకారం, సమాచారం అందించాలని సూచించారు.

ఈ సందర్భంగా కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో తరగతి గదులు లేమి, ఎకనామిక్స్ విభాగంలో బోధన సిబ్బంది కొరత వంటి సమస్యలను ఆచార్యులు విసి దృష్టికి తేగా త్వరలో పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు ప్రసంగించారు. సమావేశంలో ఆర్ట్స్ కళాశాల విభాగాధిపతులు, బిఒఎస్ చైర్మన్లు, ఆచార్యులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎవర్‌గ్రీన్ కంపెనీలో కార్మికశాఖ తనిఖీలు

- వివరాల గోప్యతపై వెల్లువెత్తుతోన్న అనుమానాలు

తనిఖీలకు వచ్చిన అధికారుల తీరిది

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని బొడ్డపాలెం ఎవర్‌గ్రీన్ విన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లైవుడ్ కంపెనీలో సోమవారం జిఎస్‌టి, కార్మికశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. లేబర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు, ఇతర అధికారుల బృందం ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ యజమాని సంతోష్‌తో మంతనాలు చేయడంతో తనిఖీలు పారదర్శకతపై కార్మికులతో పాటు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా తనిఖీలపై వివరాలు కోరగా, విశాఖ లోని హెడ్డాఫీస్‌లో కనుక్కోండంటూ లేబర్ అధికారి దురుసు సమాధానంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. కాగా బొడ్డపాలెం ఎవర్‌గ్రీన్ ఇండస్ట్రీలో కార్మికశాఖ, జిఎస్‌టి అధికారుల తనిఖీ వివరాలు గోప్యంగా ఉంచడంపై సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి విమర్శించారు. కార్మికులు, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన అధికారులు తనిఖీ వివరాలను ఎందుకు వెల్లడించడం లేదని ప్రశ్నించారు.

కిల్కారి మొబైల్ హెల్త్‌పై అవగాహన

ప్రజాశక్తి- సీతమ్మధార : కిల్కారి మొబైల్ హెల్త్ సేవలపై డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నోడల్ అధికారులు, ఆశాలకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ, మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా కిల్కారి సేవలు వాయిస్ కాల్స్ సేవలతో వారి ఆరోగ్య భద్రతపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గర్భవతి స్థానిక ఎఎన్ఎం వద్ద వివరాలను నమోదు చేసినప్పుడు ఇచ్చిన మొబైల్ నెంబర్‌కు డాక్టర్ అనిత అనే కల్పిత వైద్యురాలి వాయిస్‌తో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, వైద్య పరీక్షలు తదితర అంశాలపై అప్రమత్తం చేసేందుకు కిల్కారి పేరిట వాయిస్ కాల్స్ వస్తాయన్నారు. నాలుగో నెల గర్భం నుంచి పాలిచ్చే తల్లులకు, బిడ్డకు ఏడాది వయస్సు వచ్చే వరకు 1 నిమిషం 30 సెకండ్లు నిడివి కలిగిన 72 వాయిస్ కాల్స్ వస్తాయన్నారు. వాటిలో చెప్పిన సూచనలు పాటించడం ద్వారా గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.

ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదైన గర్భిణులకు 01244451660 నెంబర్ నుంచి వాయిస్ కాల్ వస్తుందని, ఒకవేళ ఫోన్ ఎత్తడం మిస్ అయితే, ఐవిఆర్ సిస్టమ్ నుంచి ఆటోమేటిక్‌గా ఒకేరోజు మూడు ఫోన్‌కాల్స్ వస్తాయన్నారు. ఆ సందేశాన్ని మరలా వినాలంటే 14423 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేసి వినవచ్చని సూచించారు. ఆశాకార్యకర్తలు మెరుగైన మాతా శిశు ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేందుకు మొబైల్ అకాడమీ కోర్స్‌ను 11 మోడ్యూల్స్ ద్వారా అందించేందుకు రూపకల్పన చేసామని,. 14424 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేసి కోర్సులోచేరవచ్చని సూచించారు. కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ రాజు లంకపల్లి, ,జిల్లా ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ ఎస్.జీవన రాణి, డిఐఒ డాక్టర్ బి.ఉమావతి, డిపిఎంఒ కె.ప్రశాంత్, అర్మన్, బిజినెస్ అనలిస్ట్, ఆర్.మోహనరావు, రీజినల్ ప్రోగ్రాం అధికారి, కె.ధర్మేంద్ర, హెచ్ఇఒ ఐ.మనోరమ, డిపిహెచ్ఎన్ఒ శశిభూషణ్, డిపిఒ, ఎన్‌హెచ్ఎం మణి కుమారి, డిసిఎం నాగభూషణం పాల్గొన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస :భీమిలి మండలం, తాటితూరుగ్రామ సచివాలయం ప్రాంగణంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖ మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ సిరిగిడి సంతోషి ప్రారంభించారు. వైద్యులు వెంకటేష్, కల్యాణి పాల్గొని, 200మందికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎస్ ఈశ్వరరావు, తాటితూరు మాజీ ఉపసర్పంచ్ పతివాడ రాంబాబు, కార్యదర్శి పాల్గొన్నారు

తాటితూరులో ఆరోగ్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో రైతు దుర్మరణం

మృతుడు కసిరెడ్డి అప్పారావు

ప్రజాశక్తి - పద్మనాభం : మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన కసిరెడ్డి అప్పారావు (29) అనేరైతు విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో తన పొలంలో ఉన్న వ్యవసాయ వ్యవసాయ మోటార్‌ను ఆన్ చేసేందుకు వెళ్లగా, అక్కడ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు. ఎఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూతురిపై అత్యాచారం కేసులో తండ్రికి 20 ఏళ్ల జైలు

- రూ.12వేలు జరిమానా

ప్రజాశక్తి - ములగాడ : మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడేళ్ల కన్నకూతురిపై అత్యాచారానికి పాల్పడిన ఘటనలో నిందితుడు చోడిపల్లి మురళీకృష్ణకు 20ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.12వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో బాధితురాలికి ప్రభుత్వం నుండి రూ.4లక్షల పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారని పోలీసులు తెలిపారు. కాగా ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా ఛార్జిషీట్‌ను, తగిన ఆధారాలను కోర్టుకు సమర్పించిన పోలీసు అధికారులను సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ అభినందించారని తెలిపారు.

విద్యార్థులకు సాక్స్‌ల పంపిణీ

సాక్స్‌లు అందుకున్న విద్యార్థులతో దాత వెంకటేష్

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన 500 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికిరెండు జతలు చొప్పున రూ.15 వేలు విలువైన వెయ్యి జతల సాక్స్‌లను ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామానికి చెందిన చెన్నాస్ ఫంక్షన్ హాల్ అధినేత చెన్నా వెంకటేష్ సోమవారం పంపిణీ చేశారు. తన తండ్రి ప్రసాదరావు జ్ఞాపకార్థం వీటిని విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు.దీనిపై పాఠశాల హెచ్ఎం, పి మురళీ మోహనరావు, ఉపాధ్యాయులు అతనిని అభినందించారు.

ఆన్‌లైన్ నగదు లావాదేవీలు సురక్షితం

ప్రజాశక్తి -తగరపువలస : గ్రామైక్య సంఘాల విధివిధానాలపై స్త్రీనిధి క్లస్టర్ మేనేజర్ సుశీల గ్రేస్ సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. భీమిలి మండలం, అమనాం గ్రామంలో సోమవారం సంఘం సాధారణ సమావేశంలో సుశీల గ్రేస్ మాట్లాడుతూ, సంఘాల నగదు లావాదేవీలు ఆన్‌లైన్ విధానంలో జరపాలని, తద్వారా ఎటువంటి అవకతవకలకు ఆస్కారముండదని సూచించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. వెలుగు ఎపిఎం బి రంగారావు, సిసి మీసాల అప్పలనారాయణ పాల్గొన్నారు

ముస్లిం సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు. వేపగుంట మసీదులో నూర్‌భాషా బిసిముస్లిం సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. విశాఖ ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులుగా సరిపల్లికి చెందిన ఖాన్‌సాహెబ్, అధ్యక్షులుగా వేపగుంటకు చెందిన షేక్ బాబ్జి, కార్యదర్శిగా గాజువాకకు చెందినరహమాన్, కోశాధికారి గాజువాక చెందిన ఖాదర్ సాహెబ్, ఉత్తరాంధ్ర కన్వీనర్ ఇస్మాయిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అబ్దుల్ ఇస్మాయిల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాబ్జి మాట్లాడుతూ వార్డు, మండల, జిల్లా స్థాయిలో సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకుందామన్నారు.

మద్యం దుకాణం వద్దు : సిఐటియు

సెబ్ సిఐకి వినతిపత్రం అందజేస్తున్న మూర్తి తదితరులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి రెండో వార్డు, గొల్లవీధి మెయిన్ రోడ్, ఎన్‌టిఆర్ విగ్రహం ఎదురుగా మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దని సిఐటియు జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి కోరారు. సోమవారం సెబ్ సిఐ, జెడ్‌సిలకు వినతిపత్రం అందజేశారు. గొల్లవీధిలో మద్యం దుకాణం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ఆందోళన చెందిన స్థానిక మహిళలు సమస్యను తన దృష్టికితెచ్చారని, గతంలో మద్యం దుకాణంతో వారు పడిన ఇబ్బందులను ఏకరువు పెట్టి ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మూర్తి, గొల్లవీధి ప్రజలు నీలాతి రాము, దువ్వి రమణ, కంచి బోని నరసింగరావు, బి సంతోషి, ఎన్ కొండమ్మ, డి కృష్ణవేణి ఉన్నారు.

బైక్ రైడర్‌కు అభినందన

షేక్ ఉస్మాన్‌ను అభినందిస్తున్న పలువురు

ప్రజాశక్తి- పెందుర్తి : బైక్‌పై 20వేల కిలోమీటర్లు ప్రయాణించి, దేశాన్ని చుట్టుముట్టి వచ్చిన బైక్ రైడర్ షేక్ ఉస్మాన్‌ను జివిఎంసి 94వ వార్డు వేపగుంట మసీదులో పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మీడియాతో మాట్లాడుతూ ఏప్రిల్ 16న బైక్‌రైడ్ ప్రారంభించి మూడు నెలల యాత్రలో లడఖ్ చేరుకుని, అక్కడ జాతీయజెండాను ఎగరేయడం మరవురాని మధురానుభూతి అన్నారు. నేపాల్, చైనా, భూటాన్, మయన్మార్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉన్న సుమారు 20 రాష్ట్రాల గుండా ప్రయాణించానని, ఎక్కడికక్కడ బిఎస్ఎఫ్ సెక్యూరిటీ తనకు ఎంతో సహకారం అందించారన్నారు. తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపాడు.

అమరుల యాదిలో...

మెగా రక్తదాన శిబిరం

ప్రస్తి భవనంలో రక్తదానం చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి -కరాస: విధి నిర్వహణలో భాగంగా చెన్నై నుంచి అండమాన్ వెళుతూ, మార్గమధ్యలో ఎఎన్ 32 విమాన ప్రమాద దుర్ఘటనలో అమరులైన ఎనిమిది మంది ఎన్ఎడిసిఐ కార్మికుల 8వ వర్ధంతిని సోమవారం ప్రస్తి భవనంలో నిర్వహించారు. అమరులైన వారికి తోటి కార్మికులు ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి స్మృతికి మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఎస్ఎస్ రాజా బ్లడ్‌బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించిన రక్తదానశిబిరంలో ఎన్ఎడిఐ కార్మికులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసు మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన తోటి కార్మికులను గుర్తుకు తెచ్చుకుని రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమ కార్యక్రమంలో ఎన్ఎడిసిఐ యూనియన్ అధ్యక్షుడు నూకరాజు, యూనియన్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

నిలువ నీడివ్వని బస్‌షెల్టర్!

- రూపమున్నా పైకప్పు లేని వైనం
- నిర్మాణ పనుల్లో నిలువెత్తు నిర్లక్ష్యం
- ప్రజల కష్టాలు పట్టని అధికారులు

వివేకానందనగర్ వద్ద పైకప్పు లేని బస్‌షెల్టర్!

ప్రజాశక్తి- మధురవాడ : అభివృద్ధి పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా వివేకానందనగర్ బస్‌షెల్టర్ నిలుస్తోంది. ఇక్కడ బస్‌షెల్టర్‌ను ఒకరూపంలో నిర్మించినా, పైకప్పు లేకుండా వదిలేశారు. దీంతో దూరంగా చూస్తే భేషుగ్గా, కనిపించినా, దగ్గరకు వెళితే నిలువ నీడివ్వని స్థితిలో ఉంది. దీనిపై పలుమార్లు అధికారులు, నేతలకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

జాతీయ రహదారిపై ఎండాడ పెట్రోల్ బంక్ నుంచి నగరం వైపు వచ్చు మార్గంలో వివేకానందనగర్ బస్‌స్టాప్‌ను అప్పటి ఎంపి కంభంపాటి హరిబాబు ఎపిల్యాడ్ నిధులతో నిర్మించారు. బస్‌షెల్టర్‌ను మొత్తంగా నిర్మించినా పైకప్పు వేయడం మరిచిపోయారు. దీంతో ఇక్కడ బస్‌షెల్టర్ ఉందని ఎండా,వానల్లో అక్కడకు చేరితే నిలువ నీడ లేని స్థితి ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇక్కడ వేచియుండే ప్రయాణికులు పైకప్పు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

దీనిపై ఎన్నోసార్లు జివిఎంసి, ఇతర సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ముందుందు వర్షాల సీజన్‌లో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా, వివేకానందనగర్ బస్‌షెల్టర్‌కు పైకప్పు వేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రోబోతో మోకాలు మార్పిడి ఆపరేషన్

కేర్ ఆసుపత్రిలో అత్యాధునిక శస్త్రచికిత్స

వివరాలు వెల్లడిస్తున్న ఆరిలోవ కేర్ ఆర్థో సర్జన్లు

ప్రజాశక్తి - ఆరిలోవ : నగరంలో ఇంతవరకు సాధారణ రోబోటిక్ కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్స అందుబాటులో ఉండగా, ఆరిలోవ హెల్త్‌సిటీ కేర్ ఆసుపత్రిలో మొదటి సారిగా అత్యాధునిక రోబోతో మోకాలు శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించింది. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం ఆరిలోవ కేర్ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. మెరిల్ కంపెనీకి చెందిన ఆధునిక రోబో క్యూవిస్‌తో మోకాళ్ళ మార్పిడి చికిత్స ప్రయోజనాలను వివరించారు. కేర్ ఆసుపత్రి సిఇఒ మయాఖ్ చౌదరి మాట్లాడుతూ అత్యాధునిక రోబోటిక్ పరికరం ద్వారా అతితక్కువ సమయంలో అత్యంత సమర్థవంతంగా, కచ్చితత్వంతో కూడిన ఆపరేషన్‌ను కేవలం ఒక గంటలోనే పూర్తి చేయవచ్చన్నారు. ఈ విధానం ద్వారా ఆసుపత్రిలో ఎక్కువ సమయం ఉండకుండా, తక్కువ నొప్పి, తక్కువ రక్తం నష్టం, రివిజన్ సర్జరీ అవకాశాలు తక్కువగా ఉంటుందన్నారు. శస్త్రచికిత్స జరిగిన తర్వాత రెండు, మూడు రోజుల్లోనే రోగికి పూర్తి ఉపశమనం పొంది, దినచర్యలు నిర్వహించుకోవచ్చన్నారు. ఈ సర్జరీ ద్వారా మోకాలి జీవితకాలం 20 నుంచి 30 ఏళ్ళు ఉంటుందన్నారు. సాధారణ సర్జరీ కంటే ఈ అత్యాధునిక సర్జరీకి రూ.50వేలు మాత్రమే ఖర్చవుతుందన్నారు. సమావేశంలో కేర్ ఆర్థోసర్జరీ నిపుణులు డాక్టర్ జి.శ్రీనివాస్, డాక్టర్ రాజునాయుడు, డాక్టర్ రాజేష్‌రెడ్డి, డాక్టర్ సంతోష్‌రామ్, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

గీతం ఆసుపత్రి ఉచిత వైద్యసేవలు

రోగులకు వైద్యసేవలు అందిస్తున్న జిమ్‌సర్ వైద్యులు

ప్రజాశక్తి- మధురవాడ : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల, ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులు, వైద్యవిద్యార్థులు బృందాలుగా ఏర్పడి నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం వైద్యశిబిరాలను నిర్వహించారు. ఇటీవల విడకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించడంతోపాటు ,అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేస్తున్నారు. గీతం అధ్యక్షుడు శ్రీభరత్ ఆదేశాల మేరకు ప్రజలకు ఎపిడెమిక్ సీజన్‌లో వైద్యసేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. కాగా ఇటీవల సింహగిరి ప్రదక్షిణ సమయంలోనూ అప్పుఘర్, సింహచలం కొండపై ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహించి, భక్తులకు వైద్యసేవలు అందించారు ముఖ్యంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు దాదాపు ఐదు వేలమందికి ఫిజియోథెరపీ, ఆర్థోపెడిక్ సేవలను అందించారు.

స్టూడెంట్ కిట్స్ అందజేత

విద్యార్థులకు కిట్స్ అందజేస్తున్న నవీన్ జ్ఞానేశ్వర్

ప్రజాశక్తి- ఆనందపురం: మండలంలోని వేములవలస యుపి పాఠశాల విద్యార్థులకు స్థానిక పంచాయతీ ఉపసర్పంచ్, టిడిపి యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ సోమవారం స్టూడెంట్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారని, అందులో భాగంగా సర్కారు బడుల్లో విద్యాప్రమాణాలు పెంచేందుకు మెగా డిఎస్‌సి ప్రకటనతో ఉపాధ్యాయ నియామకాలు చేపడుతున్నారన్నారు. విద్యాపరమైన ఇబ్బందులుంటే, తన దృష్టికి తేవాలని, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు విన్నవించి, పరిష్కారానికి కృషి చేస్తా నన్నారు ఎమ్మెల్యే గంటాకు గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, మంచి గుర్తింపు తెచ్చిన అనుభవం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని సుభాషిణి పాల్గొన్నారు.

ఆక్రమిత మెట్లు తొలగింపు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

రోడ్డు వైపున్న ఇనుప మెట్లు తొలగిస్తున్న జివిఎంసి సిబ్బంది

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి మూడవ జోన్, 25వ వార్డులో మాస్టర్ ప్లాన్ 80 అడుగుల రోడ్డును ఆక్రమించి నిర్మించిన మెట్లను జివిఎంసి యంత్రాంగం సోమవారం తొలగించింది. 80 అడుగుల రోడ్డువైపు మెట్లు నిర్మాణం వల్ల రాకపోకలకు ఇబ్బందులపై 'రోడ్డు ఆక్రమణ' శీర్షికతో ప్రజాశక్తి వెలుగులోకి తేగా, సంబంధిత అధికారులు స్పందించారు. సాయికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన భవన నిర్మాణదారుడు నిర్మించిన మెట్లను గ్యాస్ కట్టర్‌తో తొలగించారు. ఈ సందర్భంగా టౌన్‌ప్లానింగ్ ఎసిపి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, భవన నిర్మాణదారులు నిబంధనల మేరకు అవసరమైన అనుమతులతోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే తొలగించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టిపిఒ ప్రమీల, ప్లానింగ్ సెక్రటరీ పాల్గొన్నారు.

క్రిమినల్ చట్టాలపై అవగాహన

జాతీయ సమావేశాలు ప్రారంభిస్తున్న జైళ్ల ఐజి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ కేంద్రకారాగారంలో కొత్త క్రిమినల్ చట్టాలపై జాతీయ సమావేశాలను సోమవారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సమావేశాలను ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ ఐజి డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డవలెప్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.మీనాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విశాఖ డిఎన్ఎల్ఎస్‌యు లా కాలేజీ, ఎన్‌విపి లా కలేజీ ఫ్యాకల్టీ పాల్గొని జైలు అధికారులకు జైలు సంబంధిత కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కేంద్రకారాగారం పర్యవేక్షణాధికారి ఎస్.కిషోర్ కుమార్, అదనపు పర్యవేక్షణాధికారి ఎం.వెంకటేశ్వర్లు, వివిధ రాష్ట్రాల జైలు అధికారులు పాల్గొన్నారు.

బీమా పరిహారం అందజేత

బాధితులకు బీమా పరిహారం అందజేస్తున్న నాగబాబు

ప్రజాశక్తి-పద్మనాభం :కార్యకర్తలకు, వారి కుటుంబాలకు జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కురిమిన రామస్వామినాయుడు అన్నారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో క్రియాశీల సభ్యత్వం పొంది ఇటీవల మృతి చెందిన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామానికి చెందిన పల్లి సూరిబాబు, అలాగే తునివలస పంచాయతీ నర్సాపురానికి కెల్ల శ్రీను కుటుంబాలకు రూ. ఐదు లక్షలు చొప్పున బీమా పరిహారాన్ని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు అందజేశారని తెలిపారు.. కార్యక్రమంలో పార్టీ భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పంచకర్ల సందీప్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పి సారథి. ప్రధానకార్యదర్శి ఎం సూరప్పుడు పాల్గొన్నారు.

నీట మునిగిన వరి నారుమడులకు

నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-మునగపాక

తుపాను కారణంగా నీట మునిగిన వరి నారుమడులకు నష్టపరిహారం అందజేసి రైతులను తక్షణమే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు బుద్ద రంగారావు, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రం మునగపాకలో పలు ప్రాంతాలలో నీట మునిగిన వరి నారుమడులను వారు సోమవారం పరిశీలించారు. రైతుల కమతాల వద్దకు చేరుకొని రైతులను పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వ్యయ ప్రయాసలకోర్చి అష్ట కష్టాల మీద విత్తనాలు సేకరించి రూ.1500 వరకు పెట్టుబడి పెట్టి నారు వేస్తే నీట మునిగి చేతికి అందకుండా పోయిన పరిస్థితి ఉందన్నారు. గత నాలుగు రోజులుగా కుండపోత వానలో వేసిన నారుమడులు 70 శాతం వరకు నీటిలో మునిగిపోయి కుళ్ళిపోయిన పరిస్థితి గ్రామాలలో కనిపిస్తుందని పేర్కొన్నారు. నారు దశలోనే తుఫాన్ కారణంగా వరి రైతులు నష్టపోవడం బాధాకరమన్నారు. ఉన్నత స్థాయి అధికారులు గ్రామాలలో పర్యటించి నీట మునిగిన వరి నారుమడులకు అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు బొడ్డేడ మోహన్‌రావు, ముల్లేటి నాగసూరి, పెంటకోట సూర్యనారాయణ, కర్రి రమణ, కర్రి కోటి, కోయిలాడ రాము పాల్గొన్నారు.

నీట మునిగిన వరి నారు మడులను పరిశీలిస్తున్న సిఐటియు, రైతు నేతలు

పూడిమడక తీరాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీధర్

పూడిమడక తీరాన్ని సందర్శించిన ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి- అచ్యుతాపురం

తుఫాన్ కారణంగా తీరంలో వాతావరణ పరిస్థితులను పరిశీలించడానికి మత్స్యకారుల సమస్యలు తెలుసుకోవడానికి ప్రత్యేక అధికారిగా నియమించిన జిఎం శ్రీధర్ సోమవారం గ్రామంలో పర్యటించారు. తీరంలో ఎగిసిపడుతున్న కెరటాలు అక్కడ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అలాగే సైక్లోన్ కారణంగా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలను ఆయన తెలిపారు. వర్షాభావం కరణంగా మత్స్యకారుల ఆహారం వసతి రోజువారి కావలసిన అవసరాల గురించి ఆరా తీశారు. అతనితోపాటు తాసిల్దార్ సరోజినీ ఎంపీడీవో సురేష్ కుమార్ తదితరులు పర్యటించారు.

తుపాన్‌తో మత్స్యకారుల ఉపాధికి దెబ్బ

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సముద్ర తీరంలో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు ఉపాధి సమస్య ఎదుర్కొంటున్నారు. చేపల వేటకు వెళ్లకపోవడం వలన వారి ఆదాయాలు దెబ్బతిన్నాయి. వేటాడి తెచ్చుకున్న చేపలు విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయంతో మత్స్యకారులు జీవనం సాగిస్తుంటారు. గత ఐదు రోజులుగా వర్షాభావం వలన చేపల వేటకు వెళ్లరాదని ప్రభుత్వం తుఫాన్ హెచ్చరికలు చేసింది. ప్రభుత్వం హెచ్చరికలు చేసినప్పటికీ వారి ఉపాధి సమస్యపై దృష్టి పెట్టలేదు. ఆర్థిక స్తోమత ఉన్నవారు కుటుంబాలు బాగా ఉంటే, నిరుపేదలైన మత్స్యకారులు చేపల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయంతోనే జీవించే మత్స్యకారులు ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ సహాయం అందక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వేట నిషేధ సమయంలోను 45 రోజులు పాటు ఎటువంటి ఆదాయం లేక ఇబ్బందులు పడ్డారు. నెలరోజులు గడవకముందే తుఫాన్ కారణంతో మరల వేటకు దూరమయ్యారు. ప్రభుత్వం వెంటనే మత్స్యకారులను ఆదుకోవాలని మత్స్యకార సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

మునిగిన వరి నారుమళ్లు పరిశీలన

నీటమునిగిన పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి- కశింకోట

కశింకోట మండలంలో వర్షాలు కారణంగా నీట మునిగిన వరి నారుమడులును, వ్యవసాయ శాస్త్రవేత్తలు రమణ మూర్తి, రాజ్ కుమార్, విజేత సోమవారం సందర్శించారు. కశింకోట, వెదురుపర్తి, బయ్యవరం, ఎన్‌జీ పాలెం, జెడ్.తుని గ్రామాలలో వివిధ స్థాయిలలో నర్సరీలను గమనించారు. ఇనుము లోపాన్ని గుర్తించారు. కొంత మేరకు ముంపునకు గురయిన నారుమడులలో ఉన్న అదనపు నీటిని రైతులు తీసివేసి, 5 సెంట్ల నర్సరీకి అన్నబేధీ, నిమ్మ ఉప్పు పిచికారీ చేసి తర్వాత యూరియా 1 కేజీ మరియు ఎంఓపీ 1 కేజీని పిచికారీ చేయాలని సూచించారు. పాము పొడ తెగులు ఆశించిన నారుమడులకు ప్రోపికోనజోల్ -1 ఎంఎల్ నీటికి కలిపి పిచికారి చేయవలసినదిగా సిఫారసు చేశారు. నీరు బయటకు వెళ్ళని నారుమడులను నష్టం కింద పరిగణించి పై అధికారులకు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో కశింకోట మండల వ్యవసాయ అధికారి ఏ.ఎం.స్వప్న, రైతులు పాల్గొన్నారు.

అనకాపల్లి : వారం రోజులుగా తుపాన్ వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు తుమ్మపాల రెవిన్యూ పరిధిలో నీట మునిగిన నారు మడులు, ఎదవేసిన పొలాలను సోమవారం అధికారులు పరిశీలించారు. తుమ్మపాల బొజ్జన్న కొండ వద్ద ఉన్న పులిగడ్డలో నీరు వరి పొలాలను ముంచివేసింది. దీంతో జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు, తాసిల్దార్ కొరాడ శ్రీరామ్ మూర్తి, ఇరిగేషన్ ఏఈ హనుమంతరావు, సర్పంచు పెంటయ్య నాయుడు, రైతు సంఘ నాయకులతో కలిసి జెసిబి సహాయంతో పులిగడ్డ నీరు ప్రవహించేలా కల్వర్టు కాలువలో మట్టి తుప్పలను తొలగించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పీలా మురళి, మాజీ సర్పంచ్ కర్రి బాబి, రైతు సంఘం సెక్రటరీ పెతకంశెట్టి బలరాం, మండల వ్యవసాయ అధికారి రంగాచారి, ఉప సర్పంచ్ చదరం చిన్న, కొణతాల రాజు, కోన అప్పారావు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఆర్‌డిఒ పర్యటన

ప్రజాశక్తి-అనకాపల్లి : వారం రోజులుగా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పలు ప్రాంతాలు పొలాలు ముంపుకు గురయ్యాయి. దీంతో సోమవారం ఆర్డీవో చిన్నికృష్ణ తుమ్మపాలతోపాటు పలు ప్రాంతాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఆర్ఐ రమేష్, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించి సామాన్య ప్రజానీకాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు గండి నాయన బాబు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ నాయకులు సానుభూతిపరులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర వస్తువు ధరలు తగ్గిస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పుకున్నదున వెంటనే ఆదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కిలో వేరుశనగ 100 రూపాయలు, ఉల్లిపాయలు 55 రూపాయలు, టమోటా 55 రూపాయలు, బంగాళదుంపలు 55 రూపాయలు, వంట నూనె ధరలు ఆకాశాన్ని అంటాయని పేర్కొన్నారు. కేరళ ప్రభుత్వం వలె 14 రకాల నిత్యావసర వస్తువులు చౌక దుకాణాల ద్వారా ప్రజలకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎర్ర దేవుడు, రొంగలి ముత్యాల నాయుడు, వనము సూర్యనారాయణ, ఈ నాయుడు బాబు, పార్టీ సానుభూతిపరులు, మహిళలు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు

ప్రజాశక్తి -బుచ్చెయ్యపేట

మండల కేంద్రంలోని ఎంపీపీ స్కూల్ ఆవరణలోనున్న భవిత కేంద్రానికి ఫిజియోథెరపిస్టుగా డాక్టర్ ఎల్.లావణ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె సోమవారం ఎమ్ఈఓలు జయలక్ష్మి, కాశీ విశ్వేశ్వరరావులను కలిసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిత కేంద్రంలో ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ సేవలు నిర్వహిస్తున్నామన్నారు. వెన్నెముక, కాళ్ళు, చేతులకు సంబంధించి అవయలోపం ఉన్న 18 సంవత్సరాల లోపు బడి ఈడు పిల్లలు, మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉన్న శారీరక వైకల్యం కలిగిన వికలాంగ విద్యార్థులు ఈ సేవలు పొందవచ్చని ఆమె తెలిపారు. భవిత కేంద్రంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.పోలరాజు, కె.దేముడు నాయుడుల పర్యవేక్షణలో బుద్ధి మాంద్యులు, దృష్టిలోపం, వినికిడి లోపం, కలిగిన విద్యార్థులు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. ఇతర గ్రామాల నుంచి వచ్చి ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రభుత్వం రవాణా ఖర్చులు చెల్లిస్తుందన్నారు. వికలాంగ విద్యార్థులు ప్రత్యేక శిక్షణతో పాటు ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఫిజియో థెరపిస్టుగా నియమితులైన లావణ్య

కూలిన విద్యుత్ స్తంభాలు, ఆలయం రక్షణ గోడ

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని ఎర్రవరం గ్రామంలో మూడు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. గ్రామానికి చెందిన ఆగాల హనుమంతరావు సంబంధిత విద్యుత్ అధికారులకు సకాలంలో తెలియజేయడంతో ప్రమాదం తప్పింది. అధికారులు స్పందించి వెంటనే స్తంభాలకు ప్రత్యేకమైన యంత్రాల సహాయంతో కొత్త స్తంభాలను వాటి స్థానాల్లో వేశారు. హరిపాలెం గ్రామంలో వెంకటరమణమూర్తి ఆలయ రక్షణ గోడ నేల కూలింది. భారీ వర్షాలకు వందలాది ఎకరాల విస్తీర్ణంలో వేసిన వరి నాట్లు పూర్తిగా దెబ్బతినయని రైతులు చెబుతున్నారు.

ఘనంగా శ్రీరామ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రముఖ సంఘ సేవకుడు కాంగ్రెస్ శ్రీరామ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం అనకాపల్లి గవరపాలెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సర్వేజనా ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఈ స్కూల్లో ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిసి నాలుగు ఫ్యాన్లు అవసరమని స్కూల్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి హరి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రేబాక మధుబాబు, ప్రధానోపాధ్యాయులు డి వెంకటేశ్వర్లు, గొర్లె శేఖర్, అమ్మిశెట్టి లక్ష్మణ్ కుమార్, కర్రి నారాయణరావు, శిల్లారశెట్టి శ్రీరామ్ ఉపాధ్యాయులు త్రినాధ్ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు ఫ్యాన్లు అందిస్తున్న దృశ్యం

జోరువానలోనూ పబ్లిక్ గ్రీవెన్స్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి-అనకాపల్లి

జోరు వానను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో తమ సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం దరఖాస్తులు ఇచ్చేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. వచ్చిన వారి నుంచి కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు కనుగుణంగా నిర్వహిస్తున్న ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, రమామణి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో..

ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఎస్పీ దీపిక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 37 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందినట్టు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్సై సావిత్రి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- సబ్బవరం

మండలంలోని మల్లునాయుడుపాలెం గ్రామానికి చెందిన జిల్లాపరిషత్ హైస్కూల్ 2004-05 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు తమతోటి విద్యార్థి బొమ్మ ఆంజనేయులు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో అయ్యన్న పాలెం గ్రామానికి చెందిన అతని కుటుంబసభ్యులకి తమ వంతు సహాయంగా రూ.25000 ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులు యడ్ల నాయుడు, లావేటి రవికిరణ్, కోన గణేష్, గండి త్రినాధ్, తుంపాల శివ, నెక్కెళ్ల రామునాయుడు, గండిరెడ్డి బాలరాజు, నేబర్తి కృష్ణ, గండి గజపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ గ్రామసభ

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని వెన్నెలపాలెం గ్రామ పంచాయతీలో స్థానిక ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ సోమవారం నిర్వహించారు. గత సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా సుమారు 34 పనులకు సుమారు 25 లక్షలు రూపాయలు జాబు కార్డు హోల్డర్లకు పేమెంట్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ అబ్జర్వ్ సబ్బవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి, ఎస్ఆర్పి నాయుడు, సాయి, రాజు, ఏపిఎం గోవిందరావు, ఎఫ్ఎ.నాయుడు, హౌసింగ్ ఏఈ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, మాజీ ఎంపిటిసి పైలా సన్యాసిరావు, మాజీ వార్డ్ మెంబర్ వాసిరెడ్డి ఈశ్వర్ రావు, అభి నాయుడు, బి.నాయుడు, మేట్లు, ప్రజలు పాల్గొన్నారు.

వరి విత్తనాలు సిద్ధం

ప్రజాశక్తి - యలమంచిలి : వ్యవసాయ డివిజన్‌లోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన వరి విత్తనాలు సిద్ధంగా ఉంచామని వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ తెలిపారు. యలమంచిలి వ్యవసాయ కార్యాలయంలోని రైతుభరోసా కేంద్రంలో శనివారం రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఎంత మంది రైతులు వచ్చినా విత్తనాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఆధార్, భూమి పాస్ పుస్తకం తెచ్చుకొని ముందుగా నమోదు చేసుకోవాలని సూచించారు. రాగోలు సన్నాలుతో పాటు సాంబమసూరి, ఎంటియు 1318, ఎంటియు 1224, ఎంటియు 1061, ఎంటియు 1064 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాధికారి మోహనరావు, ఎఇఒ దేముడు, అరుణ, స్వాతి, రైతులు ఆదిబాబు, గొర్లె నానాజీ, కొఠారు సాంబ, ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, మజ్జి రామకృష్ణ, పెయ్యల రామకృష్ణ పాల్గొన్నారు.

పెరుగుతున్న రైవాడ నీటిమట్టం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయం నీటిమట్టం రోజురోజుకి పెరుగుతుంది. జలాశయం అత్యధిక నీటిమట్టం 114.00 మీటర్లు కాగా ప్రస్తుతం 107.50 మీటర్ల వద్ద నమోదైంది. ప్రస్తుతం జలాశయంలోకి 500 పైగా క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. కురుస్తున్న వర్షాల కారణంగా సోమవారం 6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

సంపద కేంద్రాల ఎరువు రైతులకు అందిస్తాం

ప్రజాశక్తి-దేవరాపల్లి : చెత్త ద్వారా సంపద తయారీ కేంద్రాల ద్వారా ఎరువును ఉత్పత్తి చేసి రైతులకు అందేలా చూడాలని జిల్లా పంచాయతీ కోఆర్డినేటర్ వి. నాగలక్ష్మి అన్నారు. మండలంలోని అలమండ నాగయ్యపేట పెదనందిపల్లి, చిననందిపల్లి, దేవరాపల్లి గ్రామాలలోని చెత్త సంపద తయారీ కేంద్రాలను సోమవారం ఆమె పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్వహణ పట్ల, పర్యావరణం, పారిశుద్ధ్య నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, చెత్త సంపద తయారీ కేంద్రాలలో చెత్త ద్వారా ఎరువును అధికంగా ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులకు ఆమె సూచించారు. ఆమె వెంట ఈవో పి ఆర్ డి సంతోష్ నళిని, మండల కోఆర్డినేటర్ త్రినాథ్, సచివాలయ సిబ్బంది నాగరత్నం తదితరులు ఉన్నారు.

గిరిజన గ్రామాలకు లింకు రోడ్లు నిర్మించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని వాలాబు పంచాయతీచ పరిధిలోని అన్ని గిరిజన గ్రామాలకు లింక్ రోడ్డు సౌకర్యం కల్పించాలని సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, మండల కార్యదర్శి బిటి దొర తెలిపారు. ఈ మేరకు దేవరాపల్లి సిఐటియు కార్యాలయంలో సోమవారం వారు విలేకర్లుతో మాట్లాడుతూ వాలాబు పంచాయతీలోని కోడాపల్లి, రామన్నపాలెం, పూలగరువు, బుచ్చంపాలెం, బొర్రచింత, కెటి పాలెం మీదుగా కోనాం బైటగరువు బోడ్డగుమ్మి మీదుగా నగరంపాలెం గిరిజన గ్రామాలకు లింకు రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు దుర్భర జీవితం గడుపుతున్నారని తెలిపారు. ఎవరికి ఆరోగ్యం బాగా లేకపోయిన డోలిమోతలు తప్పడం లేదన్నారు. పిల్లలు స్కూలుకు వెళ్ళాలన్నా నిత్యావసర సరుకులు తెచ్చు కోవాలన్నా ముసలి వారు చిన్న పిల్లలు మరింతగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు వస్తే మరిన్ని ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మీ గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పస్తామని ఓట్లు వేయించుకోని గిరిజనులను మోసం చేయడం తప్ప రోడ్డు సౌకర్యం కల్పించడం లేదని విమర్శించారు. నూతన ప్రభుత్వమైనా వెంటనే దృష్టి సారించి అన్ని గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

యూకలిప్టస్ సాగుపై రైతుల ఆసక్తి

ముమ్మరంగా నాట్లు

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని అన్ని గ్రామాలలో యూకలిప్టస్ సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నందున రైతులు ముమ్మరంగా ఈ మొక్కలు నాటుతున్నారు. గతంలో వీటిని మెట్ట ప్రాంతంలోనూ, కొండ వాగులోను, ఏటి గట్టు, గడ్డగోట్లు మొదలగు పంటలకు అణువు గాని భూములలో మాత్రమే నాటేవారు. ప్రస్తుతం ఈ మొక్కలను మెట్ట ప్రాంతం తో పాటు పల్లపు ప్రాంతంలో కూడా రైతులు నాటుతున్నారు. వీటి ధర ప్రస్తుతం టన్ను రూ.5వేలు నుంచి రూ.6 వేల వరకు ఉండడంతోపాటు వీడికి ప్రస్తుతం గిరాకీ కూడా ఉంది. రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం కూలీలు ఖర్చు అధికంగా ఉండడంతో రైతులు వ్యవసాయంపై మక్కువ చూపలేదు. మండలంలో 50 శాతం వరకు గతంలో చెరుకును సాగు చేసేవారు. రైతులు పండించిన చెరుకును చోడవరం చక్కెర కర్మకారానికి చెరకు తూనిక కేంద్రాల ద్వారా నేరుగా కూడా ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేసేవారు. గత ఐదు సంవత్సరాల నుంచి చోడవరం సుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉండడంతో చెరుకు సరఫరా చేసిన రైతులకు సకాలంలో పేమెంటు ఇవ్వకపోవడంతో రైతులు చెరుకుపై ఆసక్తి చూపలేదు. అందువలన భూములు ఖాళీగా ఉండకుండా ఉండాలని దృక్పథంతో రైతులు యూకలిప్టస్ తోటలపై ఆసక్తి చూపుచున్నారు. ఇప్పటివరకు వరి సాగుచేసిన పల్లపు ప్రాంతంలో కూడా ప్రస్తుతం ఈ మొక్కలను నాటుతున్నారు. యూక్లిప్టస్ మొక్కలు నాటిన తర్వాత 10 సంవత్సరాలలోపు కోతకు వస్తాయి. ఇవి చెట్లను నరికిన తర్వాత మొదలగుండా సుమారుగా ఐదు మొక్కల వరకు ఒక్కొక్క మొదలకు మొలకలు వస్తాయి. అందువలన రైతులు ఒక్కసారి ఈ మొక్కను నాటినట్లయితే ప్రతిసారి నరికిన తర్వాత అలాగనే మొక్కలు వస్తూ ఉంటాయి. ఈ మొక్కలను పశువులు కానీ, మేకలు గొర్రెలు ఏవి కూడా తినవు, ముఖ్యంగా ఈ మొక్కలకు నీరు అవసరం లేదు. ఎంత ఎండైనా సరే భరించి నిలబడతాయి. ఈ మొక్కలు భూమి యొక్క స్వభావాన్ని బట్టి ఎదుగుదల ఉంటాయి. ఈ మొక్కలు ప్యాకెట్లు గాను, విడివిడిగాను లభిస్తాయి. మొక్కల డిమాండ్‌ను బట్టి అమ్మేవారు ధర నిర్ణయిస్తారు. ఒకసారి ఈ మొక్కలు నాటినట్లయితే మరల ఎటువంటి పెట్టుబడి లేకుండా ఎదుగుదల ఉంటుంది కాబట్టి రైతులు యూకలిప్టస్ పై ఆసక్తి చూపుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కూడా ప్రస్తుతం రైతులు వీటిని సాగు చేస్తున్నారు.

యూకలిప్టస్ మొక్కలు నాటుతున్న రైతులు

రికవరీ చేసిన 176 ఫోన్లు బాధితులకు అందజేత

రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బాధితులకు అందించిన ఎస్‌పి దీపిక

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్ సిఇఐఆర్ https://www.ceir.gov.in ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరవ విడతలో భాగంగా రికవరీ చేసిన సుమారు 25 లక్షల రూపాయల విలువ చేసే 176 సెల్ఫోన్లను సోమవారం ఎస్పీ దీపిక చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. స్థానిక ఎస్పీ కార్యాలయం లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వివరాలు మొబైల్ మిస్సింగ్ పోర్టల్ అందించవచ్చన్నారు. వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్ 95052 00100కు హాయ్ అని టైప్ చేయడం ద్వారా akpmobile-tracker.in లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీసు స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా పోలీసులకు మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని బాధితులు జిల్లా ఎస్పీకి, అనకాపల్లి జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్‌బి డిఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, ఎస్సై రఘు వర్మ, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవాదాయ శాఖలో జవాబుదారీతనం ఉందా?

డీసీకు షోకాజ్ నోటీసు జారీ చేసిన స.హ. కమిషనర్

ప్రజాశక్తి -అనకాపల్లి

దేవాదాయ, ధర్మాదాయ శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండదా? ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకోవడం లేదా? ఆర్టీఐ దరఖాస్తులకు సమాచారం ఇవ్వరా? సమాచార కమిషన్ అంటే గౌరవం లేదా? అంటూ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన ఆర్టీఐ చట్టం సెక్షన్ 4 (1) (బి) కాపీ ఏడాదిన్నర కావస్తున్నా దరఖాస్తుదారునికి ఇవ్వకపోవడం ఆక్షేపనీయమని ఆయన ధ్వజమెత్తారు. వర్చువల్ విధానంలో సోమవారం జరిగిన అప్పీళ్ల విచారణ సందర్భంగా చోటుచేసుకున్న ఈ సంఘటనకు అధికారులు బిత్తరపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలు... ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ విశాఖపట్నం దేవాదాయ, ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ (డీసీ) కార్యాలయానికి ఆర్టీఐ చట్టం-2005 సెక్షన్ 4 (1) (బి) తెలుగు కాపీ, దేవాలయాల్లో భక్తులకు ఉన్న హక్కులు, సౌకర్యాలపై దరఖాస్తు చేశారు. దీనిపై సమాచార కమిషనర్ చావలి సునీల్ విచారణ చేపట్టారు. దీనిపై ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారు కోరిన పూర్తి సమాచారాన్ని వచ్చే నెల 10లోగా అందజేయాలని, అంతవరకు అప్పీలును ముగించేది లేదని ఖరాఖండిగా స్పష్టం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. విచారణలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త అధికారి (కాకినాడ), డీసీ కార్యాలయం సూపరింటెండెంట్ ఎస్.విజయ్‌కుమార్, అప్పీలుదారు కాండ్రేగుల వెంకటరమణ పాల్గొన్నారు.

కుష్టు లక్షణాలు ఉంటే ఆసుపత్రికి రావాలి

ప్రజాశక్తి- కె.కోటపాడు : శరీరంపై తిమ్మిర్లు, మచ్చలు, స్పర్శ లేని చర్మం తదితర సమస్యలుంటే అది కుష్టి వ్యాధికి ప్రారంభ దశ కావచ్చని, అలాంటి వ్యక్తులు సమీప ఆరోగ్య కేంద్రాల్లో తనిఖీ చేయించుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ జవ్వాది సన్యాసిరావు తెలిపారు. మండలంలోని ఆర్ వై అగ్రహారం, కెజే పురం గ్రామాల్లో ఆరోగ్య సిబ్బందితో కలసి సోమవారం ఇంటింటికి తనిఖీలు నిర్వహించారు. ఎల్‌సిడిసి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుండి ఆగస్టు రెండు వరకు ఈ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ రావు, ఎంఎల్‌హెచ్‌పి మంగవేణి రాము పాల్గొన్నారు

బిల్లులపై పంచాయతీ రాజ్ అధికారుల దృష్టి

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - బుచ్చయ్య పేట

అభివృద్ధి పనుల బిల్లులకు ఐదున్నరేళ్లుగా ఎదురుచూపులు శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి పంచాయతీరాజ్ అధికారులు స్పందించారు. సోమవారం బుచ్చయ్యపేట మండలంలోని వివిధ గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు, గత వైసీపీ సర్కార్ చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వారి వివరాలను సేకరించారు. మండలంలో గల నీలకంఠాపురం, తురకలపూడి, బుచ్చయ్యపేట తదితర గ్రామాల్లో ఏయే రోడ్లకు ఎంత బిల్లు చెల్లించాల్సి ఉంది తదితర వివరాలను సేకరించి జిల్లా అధికారులకు నివేదించారు.

పలుచోట్ల శిక్షా సప్తాహ్

ప్రజాశక్తి -ములగాడ

జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చిన తర్వాత నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 28వరకు వారం రోజుల పాటు నిర్వహించే శిక్షా సప్తాహ్ కార్యక్రమాలను సోమవారం మల్కాపురం జివియంసి ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. తొలిరోజున బోధనాభ్యసన సామగ్రి ప్రదర్శన నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో 1,2 గ్రేడుల పిల్లలు వివిధ ఆకారాలు, పెయింటింగ్‌లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎల్.వెంకటరావు, హెచ్ఎం హరికృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనందపురం :స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం శిక్ష సప్తహ్ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం కె.రామకృష్ణ పట్నాయక్ మాట్లాడుతూ, శిక్ష సప్తాహ్ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా మొదటి రోజు స్థానిక వనరులతో బోధన అభ్యసన సామాగ్రిని తయారుచేసి ప్రదర్శించారు.

చోడవరం : జూలై 22 నుండి 28వ తేదీ వరకు వారం రోజుల పాటు జిల్లా లోని అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారులు ఎన్ జయలక్ష్మి, కె సింహాచలం తెలిపారు. స్థానిక వనరులతో బోధన అభ్యసన సామాగ్రి తయారు చేసి చోడవరం మండల పరిషత్ ప్రాదమిక పాఠశాల, చోడవరం మెయిన్‌లో ఉపాధ్యాయులతో కలిసి ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ కుమార్, కేవీఎం నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి- సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి రావులమ్మపాలెం గ్రామానికి చెందిన శివరంజని బుక్స్ అండ్ ప్రింటర్స్, కళ్యాణ మండపం అధినేత సబ్బవరపు పైడం నాయుడు రూ.20,116 ఆర్థిక సహాయం సోమవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. పైడినాయుడుకి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెద్దం కృష్ణ, దంగేటి నాని, ఎం అక్కుబాబు, చింతల శ్రీను, టి శేఖర్, జెట్టి ప్రసాద్, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రావణాపల్లి రిజర్వాయర్ గట్టుకు గండి

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో రావణపల్లి రిజర్వాయర్ గట్టుకు నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గండి పడింది. సోమవారం ఉదయం ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పంచాయతీ కార్యదర్శి అప్పారావుకు సమాచారం అందజేశారు. ఆయన నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయానికి, ఇరిగేషన్ రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రెవెన్యూ డివిజన్ అధికారి జయరాం ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి రిజర్వాయర్ ప్రాంతానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆదివారం రాత్రి సమయంలో ఈ రంధ్రం ఏర్పడి ఉంటుందని స్థానికులు, అధికారులు అభిప్రాయపడ్డారు. ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా రంధ్రాన్ని ఇసుక, గ్రావెల్ తో స్థానికులు సహకారంతో మూసివేశారు. స్థానికులు వెంటనే స్పందించిన కారణంగా పెను ప్రమాదం తప్పిందని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజ్ భరత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొండబాబు, ఇరిగేషన్ అధికారులు రవికుమార్, సూర్యనారాయణ, నర్సీపట్నం మార్కెట్ మాజీ కమిటీ డైరెక్టర్ కొల్లు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ ఆధ్వర్యంలో చేపడుతున్న పూడ్చివేత పనులు

అధిక వర్షాలతో..

పంటల యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న అధిక వర్షాలకు పంటల్లో యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తలు పాటిశోధించాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.భవాని రైతులకు సూచించారు. మండలంలోని నక్కపల్లి, కాగిత, పెదదొడ్డిగల్లు గ్రామాల్లో ప్రధాన శాస్త్రవేత్త భవాని, బిసిటి కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ కె శైలజ, వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్‌లతో కూడిన బృందం వరి నారుమడులను సందర్శించారు. రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. అధిక వర్షాలకు నారుమడిలో చేరిన నీటిని తొలగించి యూరియా కేజీ, మ్యురేట్ ఆఫ్ పొటాష్ కేజీ చొప్పున 5 సెంట్లు నారుమడికి వేసుకోవాలన్నారు. తెగుళ్ల ఆశించకుండా కార్బెండిజం గ్రాము లేదా మ్యాన్కో జబ్ మూడు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. జింక్ లోపం వున్న నారుమడులను పరిశీలించి సెంటుకు 2గ్రాముల జింక్ సల్ఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సంబంధిత రైతులకు తెలిపారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను బట్టి వరి నారుమడులలో పొడ తెగులు వచ్చే అవకాశం ఉందని రైతులు వరి నారుమడి చుట్టూ ఉన్న గట్లపై ఉన్న కలుపును ముందుగా తొలగించాలన్నారు. పొడ తెగులు నివారణకు హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటర్లు లీటరు నీటికి చొప్పున కలిపి వరి నారుకు పిచికారి చేయాలన్నారు. ఎద పెట్టిన వరి పొలంలో వరి నారుమడులలో కలుపు నివారణకు 15 నుంచి 20 రోజుల తరవాత బిస్ ఫైరీ బ్యాక్ సోడియం మందును 0.5 మిల్లీ లీటర్లు, లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పచ్చి రొట్ట వేసిన రైతులు తొలిపూత దశలో కలియదున్నేసుకుని దమ్ము పట్టుకోవాలని సూచించారు. వరి నాట్లు వేసే వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ గుళికలు 5 సెంట్ల వరి నారుమడిలో 800 గ్రాములు జల్లుకోవాలని, నాట్లు వేసుకునేటప్పుడు వరి కొనలు తుంచి నాటు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి కుమారి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నక్కపల్లిలో పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఎస్.రాయవరం :ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు వివిధ పంటలలో రైతులు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని మండల వ్యవసాయాధికారి సౌజన్య తెలిపారు. సోమవారం మండలంలోని సర్వసిద్ధి గ్రామంలో కొక్కిరాపల్లి సేద్య విభాగ ప్రధాన శాస్త్రవేత్త కుమారి, వ్యవసాయ ఉపసంచాలకులు ప్రభాకర్ తో కలిసి వరి నారుమడులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న ప్రభాకర్ రావు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:తుపాన్ ప్రభావంతో ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్ లతో కలిసి శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలపై ఆరా తీశారు. పంటలు, గృహాలు, పాఠశాలల భవనాలు ఎక్కడైనా దెబ్బతిన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా ఇటువంటి సమస్యలు తలెత్తితే వెంటనే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సీజనల్ జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సీతారామరాజు, ఈఓపిఆర్‌డి సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నేతకు నివాళి

ప్రజాశక్తి -చీడికాడ:స్థానిక అరుంధతి కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కడితి దేవుడుకు నాయకులు సోమవారం నివాళి అర్పించారు.మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్తా శ్రీనివాసరావు, తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. కనితి దేముడు పలు ఉద్యమాల్లో పాల్గొని సహాయ సహకారాలు అందించారన్నారు.

మాట్లాడుతున్న సిఎస్‌డిటి

రేషన్ డీలర్లతో సమావేశం

ప్రజాశక్తి-కోటవురట్ల: రేషన్ సరుకులను లబ్దిదారులకు సకాలంలో అందించాలని సిఎస్‌డిటి అప్పలనాయుడు సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. గోదాము వద్ద ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సరుకుల నాణ్యత, తూనికను పరిశీలించిన తర్వాత మాత్రమే సరుకులు తీసుకువెళ్లాలని డీలర్లకు సూచించారు. ఇంటింటికి సరుకులు అందజేసే వాహనాలు నిర్ణీత వ్యవధిలోనే సరుకులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు డీలర్లు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

డిపిఒ శిరీషారాణి

మురుగునీటిని పరిశీలిస్తున్న డిపిఒ శిరీషారాణి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలోని పెద్దవీధిలో గత కొన్నాళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ సమస్యను డిపిఒ శిరీష రాణి సోమవారం పరిశీలించారు.ఇదిలా ఉండగా పెద్ద వీధిలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు అడ్డంకులు ఏర్పడటంతో గత కొన్నాళ్ల నుంచి మురుగునీరు, వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉండి పోతుంది. నీరు పోయేందుకు మార్గం చూపక పోవడంతో నీరంతా రోడ్డుపై నిలిచి పోవడంతో దుర్వాసన, దోమల బెడతతో చుట్టుపక్కల ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై నీరు నిల్వ ఉండి పోవడంతో రాకపోకలు సాగించేందుకు కూడా అవస్థలు పడుతున్నారు. గతంలో అనేకసార్లు కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ, నేటి వరకు సమస్య పరిష్కారానికి మార్గం చూపలేదు. ఈ మేరకు డిపిఓ శిరీష రాణి డ్రైనేజీ సమస్యను నేరుగా పరిశీలించారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రరావు, ఎంపీడీవో శ్రీనివాస్, ఈఓపిఆర్‌డి సత్యనారాయణ, ఏవో సీతారామరాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని ఇస్తున్న నాయకులు

చెత్తను తొలగించాలని వినతి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం -శివపురం వద్ద ఉన్న గిరిజన మహిళ వసతి గృహం రోడ్డులో ఉన్న చెత్తను తొలగించాలని సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ రవిబాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ, నర్సీపట్నం -శివపురం వద్ద ఉన్న మహిళ సంక్షేమ వసతి గృహం వద్ద చెత్త పేరుకు పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఈ విధంగా చెత్త ఉండటంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నర్సీపట్నం మండల నాయకులు మణికంఠ, శరత్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:సెజ్ జెడ్ పరిధి పెంచుతూ ఏర్పాటు చేయనున్న ప్రజాభిప్రాయ సేకరణ గ్రామాల్లో చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో తీర ప్రాంత గ్రామాలను సెజ్‌జెడ్ పరిధిలోకి తీసుకు వచ్చేందుకు కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు సరైన సమాచారం లేకుండా కలెక్టరేట్ లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం కొందరికి మాత్రమే తెలుసునని అన్నారు.గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తే, అందరూ పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం, అధికారులు ఆలోచించి ప్రజాభిప్రాయ సేకరణ గ్రామాల్లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

పాఠశాలల భవనాలకు నివేదిక

డిఇఒ వెంకటలక్ష్మమ్మ

ప్రజాశక్తి-మాడుగుల: కురుస్తున్న వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకటలక్ష్మమ్మ ఆకస్మికంగా పరిశీలించారు. సోమవారం మండలంలోని పోతనపూడి, చింతలూరు, గదబూరు, లక్ష్మీపేటలో మండల ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. శిథిలాస్థలో ఉన్న పాఠశాలల భవనాల మరమ్మతుకు నివేదికను తెలియపరుస్తానని ఆమె తెలిపారు. విద్యార్థులు తుఫాన్ సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని డీఈవో కోరారు. ఆమె వెంట మండల విద్యాశాఖాధికారి దేవుడమ్మ ఉన్నారు.

శిథిల భవనాన్ని పరిశీలిస్తున్న డిఇఒ

ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు

సెలూన్ షాపుపై కూలిన చెట్టు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఇంజరపు రమణ కు చెందిన సెలూన్ షాపుపై చెట్టు కూలింది. దీంతో షాపు పూర్తిగా ధ్వంసం అయ్యింది. షాపులో ఉన్న కుర్చీలు, అద్దాలు పూర్తిగా చిద్రమైపోయాయి. సెలూన్ షాప్ పై ఆధారపడి జీవిస్తున్నానని అధికారులు, ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం చేయాలని బాధితుడు వేడుకున్నాడు.

ఉద్యాన రైతులు జాగ్రత్తలు పాటించాలి

-జిల్లా ఉద్యాన అధికారి ప్రభాకర్ రావు

ప్రజాశక్తి-నక్కపల్లి: తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాలకు ఉద్యాన పంటల్లో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యాన అధికారి ప్రభాకర్‌రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో సుమారుగా 54 వేల హెక్టార్ల లో ఉద్యాన రైతులు వివిధ పంటలు పండిస్తూ 23,9076 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధిస్తున్నారన్నారు. అధిక వర్షాలకు వివిధ పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. పూల తోటలు 9.65 హెక్టార్లు, కూరగాయలు 668.33, బొప్పాయి 102, 40, అరటి 685.44, తమలపాకు 304.20 హెక్టార్లలో పంటలు సాగు చేస్తున్నారని, ఇటీవల కురిసిన అధిక వర్షాలకు 7.36 హెక్టార్లలో కూర గాయలు సాగు నీట మునిగినట్లు గుర్తించామన్నారు. రైతులు సాధ్యమైనంత త్వరగా పొలాల్లో ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. అదేవిధంగా తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.

నేటి నుంచి ఆధార్ శిబిరాలు

మాట్లాడుతున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని ఈనెల 23 నుంచి 27 తేదీ వరకు ఐదు రోజులు పాటు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న మొబైల్ ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. దోసలపాడు, నక్కపల్లి, గుల్లిపాడు, పెద్ద దొడ్డిగల్లు, డొంకాడ, చిన దొడ్డిగల్లు, గొడిచెర్ల, కాగిత, దేవవరం ఉపమాక గ్రామాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆధార్ నమోదు, సవరణలు ఇతర సేవలు పొందవచ్చునన్నారు.

కాలువను పరిశీలిస్తున్న ఉదయశ్రీ

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి -కోటవురట్ల: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ సూచించారు. సోమవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని తాగునీరు అదే విధంగా చూడాలన్నారు. సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం ఆమె కోటవురట్ల, గొల్లపేట వద్ద కాలువలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, పిఆర్ ఇంజనీర్‌వర్మ, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్ గీతాంజలి, ఈఓపిఆర్డి స్వామినాయుడు, పాల్గొన్నారు.

తాగునీటి పథకాలను క్లోరినేషన్ చేయాలి

ప్రజాశక్తి - నాతవరం: వర్షాల దృష్ట్యా గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలను క్లోరినేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేక అధికారి జీ.వీ లక్ష్మీ సూచించారు. సోమవారం నాతవరం మండలం గుమ్ముడి గొంద పంచాయతీ శివారు చిక్కుడు పాలెం వద్దనున్న రక్షిత మంచినీటి పథకం, మన్యపురట్ల రోడ్లో ఉన్న పంపు హౌస్‌ని ఎం.పి.డి.వో జె.రాంబాబు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ డి.రాజేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వర్షాలు పడుతున్నందున మంచినీటి పథకాలలో వర్షపు నీరు, బురద చేరకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలనే కార్యదర్శులకు సూచించారు. పైపులను లీకేజీలో ఉన్న వెంటనే మరమ్మత్తులు నిర్వహించాలని సూచించారు. గ్రామంలో డ్రైనేజీ పూడిక తీసి శుభ్రం చేయాలన్నారు. సీజనల్ జ్వరాలు వస్తున్నందున గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్ సింహాద్రి నాయుడు, జె.చినబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది రామకృష్ణ, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమాజ కవి.. నూనెల శ్రీనివాసరావు

మాట్లాడుతున్న కవి వెంకటకృష్ణ, వేదికపై సాహితీ స్రవంతి నాయకులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సమాజాన్ని తన రచనలతో తట్టిలేపిన మంచి కవి నూనెల శ్రీనివాసరావు అని ప్రముఖ కవి జి.వెంకటకృష్ణ అన్నారు. సాహితీ స్రవంతి విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం పూర్వ కార్యదర్శి నూనెల శ్రీనివాసరావు నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'వర్తమాన సాహిత్యం - నవతరం గళాలు' అన్న అంశంపై స్మారకోపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు పి.ఫ్రాన్సిస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జి.వెంకటకృష్ణ మాట్లాడుతూ నూనెల శ్రీనివాసరావు రచించిన లే పుస్తకంపై సుదీర్ఘ విశ్లేషణ చేశారు. వర్తమాన సాహిత్యంలో ఉన్న వాదాలను అద్భుతంగా వివరించిన కవి శ్రీనివాసరావు అని కొనియాడారు. దళిత, బహుజన వాదాలను అందరికీ అర్థమయ్యేలా ఆయన విశ్లేషించారన్నారు. అతి తక్కువ వయస్సులోనే సమాజం గురించి లోతుగా ఆలోచన చేశారని తెలిపారు. మనువాదాన్ని నేటి కవులంతా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. అనంతరం కవి, రచయిత రెడ్డి శంకరరావు రచించిన 'కాలం ఒడిలో' కవితా సంపుటిని అంబేద్కర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఉదయ్ కుమార్ పరిచయం చేశారు. ఈ సభకు ముందు సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రచయితల ఫొటో ఎగ్జిబిషన్‌ను ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, జి.వెంకటకృష్ణ ప్రారంభించారు. తొలుత నూనెల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకటి దివాకర్, విశాఖ జిల్లా కన్వీనర్ పెంటకోట రామారావు, అరసం కార్యదర్శి అప్పలరాజు, కవి, రచయిత రెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూమాతకు ఉత్తమ రియల్ ఎస్టేట్ అవార్డు

అవార్డు స్వీకరిస్తున్న తాళ్లూరి పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : భూమాత గ్రూప్ సౌత్ ఇండియాలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థగా నిలిచిందని ఆ సంస్థ అధినేత తాళ్లూరి పూర్ణచంద్రరావు తెలిపారు క్వాలిటీ, రియల్టీ అందించటంలో నెంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకుని అవార్డు సాధించిందని వెల్లడించారు. ఇటీవల అబుదాబిలో జరిగిన బిజినెస్ టైటాన్స్ - 2024 అవార్డు ప్రదానం కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. తమ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉత్తమ రియల్ ఎస్టేట్ సంస్థగా గుర్తింపు సాధించిందని, అందుకు సంతోషంగా ఉందని వెల్లడించారు. తమ సంస్థ ఈ విజయం సాధించడంలో సంస్థ ఉద్యోగులు కీలకపాత్ర వహించారని పేర్కొన్నారు. అంతేకాకుండా కచ్చితమైన సమయానికి నాణ్యతతో కూడిన నిర్మాణాలను ఇవ్వడం ద్వారా వినియోదారుల మన్ననలు కూడా అందుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో నెంబర్ వన్ సంస్థగా భూమాత రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ నిలిచిందని అన్నారు.

జిల్లాలోని నష్ట వివరాలు అందజేయండి

కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలతో జరిగిన నష్టం వివరాలను తక్షణమే అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్.డి.ఓ డి.హుస్సేన్ సాహెబ్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల నేపథ్యంలో జరిగిన నష్టం నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి సోమవారం సాయంత్రంలోగా సమర్పించాలని ఆదేశించారు. నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, జిల్లా అధికారులు, జివిఎంసి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వంతెనను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి- కోటవురట్ల: మండలంలోని పాములవాక గ్రామం ఏలేరు కాలువ పై రైతుల రాకపోకలకు, అదేవిధంగా మిగులు నీరు చెరువులోకి వచ్చేందుకు నిర్మించిన వంతెనపై రైతులకు తప్పని అవస్థల పేరుతో సోమవారం ప్రజాశక్తిలో వెలువడిన వార్తకు అధికారులు స్పందించారు. నిర్మించిన వంతెన పై నీరు నిలిచి ఉండి పోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. ఈ మేరకు జీవీఎంసీ అసిస్టెంట్ ఇంజనీర్ నానాజీ, ఇరిగేషన్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వినోద్ టిడిపి నాయకులు భాస్కరరావుతో కలిసి పరిశీలించారు. నిర్మించిన వంతెన కంటే చెరువు అవుట్ ఫ్లో సుమారు 5 అడుగుల ఎత్తులో ఉండటంతో ప్రత్యేక మరమ్మత్తులు చేయించాల్సి ఉందని తెలిపారు. అవుట్ ఫ్లో వద్ద సిమెంట్ తూరలు ఏర్పాటు చేసేందుకు అంచనాల రూపొందిస్తామని రైతులకు తెలిపారు. త్వరలో నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ అప్పలరాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు

కన్యకా పరమేశ్వరి ఆలయ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: పాత నగరంలో ప్రముఖ కన్యకా పరమేశ్వరి దేవస్థానం 2024-26 నూతన కార్యవర్గం ఎన్నికలు దేవాలయ సమావేశ మందిరంలో జరిగాయి. అధ్యక్షులుగా ఆరిశెట్టి దినకర్, కార్యదర్శిగా పెనుగొండ కామరాజు, కోశాధికారావుగా దోమ వెంకట బాలాజీ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దోమా వెంకట సతీష్ కుమార్, దుర్గా సోమేశ్వరరావు, పలుకూరి రామచంద్రరావు, గ్రంధి రామకృష్ణారావు, కందుల మధుబాబు, పాలూరి వర్ధన బాబు, సుగ్గు అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా మద్ది జగన్, గుండా వీర్రాజు, కట్టమూరు సూర్యనారాయణ, కొత్త అరుణ్ కుమార్, కల్లూరు సత్తిబాబు,నున్న కృష్ణారావు, జాయింట్ ట్రెజరర్ గా గ్రంధి దుర్గాప్రసాద్, మహిళా విభాగపు వైస్ ప్రెసిడెంట్ గా కమలశ్రీ, జాయింట్ సెక్రటరీగా కట్టమూరి ప్రసన్న, 28 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన న్యాయవాది ఎం.కె శ్రీనివాస్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్యాప్పీ, అధ్యక్షులు కంకటాల మల్లికార్జునరావు (మల్లిక్) మాట్లాడుతూ వన్ టౌన్ ప్రాంతంలో రోడ్ల విస్తరణలో భాగంగా దేవాలయానికి ధ్వజస్తంభం నవగ్రహాల మండపం వంటివి పోయినందున పునర్నిర్మాణం బాధ్యతను కొత్త కమిటీ చేపట్టాలని సూచించారు.

భూ రికార్డుల తారుమారుతో ఘర్షణలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: రెవెన్యూ అధికారులు భూముల రికార్డులను తారు మారు చేయడంతోనే దౌర్జన్యాలు, ఆత్మహత్యలు వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, సామాన్య ప్రజలు ఆస్తులు కోల్పోవడానికి కారణం రెవెన్యూ అధికారు లేనన్నారు. ఇటువంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే కాసులకు కక్కుర్తి పడి తప్పుడు రికార్డుల కారణంగా రైతులకు భూములు దక్కక కోర్టుల, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. రెవెన్యూ అధికారుల తప్పుడు రికార్డులు కారణంగా ఆస్తుల కోసం కన్న తల్లిదండ్రులను, అన్నదమ్ములను చంపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోలుగుంట మండలం కుసర్లపూడి, గొలుగొండ, కోటవురట్ల, నాతవరం, కశింకోట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో ఆస్తులున్నప్పటికీ రికార్డుల మార్పులతో ఆస్తిని పొందలేకపోతున్నారని చెప్పారు. అధికారులు స్పందించి రైతుల భూములను కాపాడాలని ఆయన కోరారు.